www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – II

| సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40 |
|---|---|---|

సూచన: **i)** మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల్లో మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30 |
|---|---|---|

**I. అవగాహన – ప్రతిస్పందన (చదవడం – అవగాహన చేసుకోవడం)** **20 మార్కులు**

**అ)** కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. **5 × 1 = 5**

మారీచ, సుబాహులు అనుచరులతో వచ్చారు. యజ్ఞవేదిక పరిసరాలు రక్తవర్షంతో తడిసి ముద్దయ్యాయి. రాముడు శీతేషువు అనే మానవాస్త్రాన్ని మారీచుడిపైకి ప్రయోగించాడు. దాని దెబ్బకు మారీచుడు నూరు యోజనాల దూరం ఎగిరి సముద్రంలో పడిపోయాడు. స్పృహకోల్పోయి గిరిగిరా తిరుగుతూ కొట్టుకుపోతున్నాడు. మరు నిమిషంలో ఆగ్నేయాస్త్రంతో సుబాహుడి వక్ష స్థలాన్ని వ్రక్కలు చేశాడు. వాయవ్యాస్త్రంతో మిగతా రాక్షసుల భరతం పట్టాడు. రాక్షస బాధ తొలగింది. యజ్ఞం నిర్విఘ్నంగా జరిగింది. విశ్వామిత్రుడు సంతోషించాడు. సమర్థులైన శిష్యులను చూసి ఏ గురువు సంతోషించడు?

ప్రశ్నలు:

**1.** అనుచరులతో వచ్చిందెవరు?

**2.** మారీచుడిపై రాముడు ఏ అస్త్రాన్ని ప్రయోగించాడు?

**3.** సుబాహుడి వక్ష స్థలాన్ని వ్రక్కలు చేసిన అస్త్రం పేరేంటి?

**4.** వాయవ్యాస్త్రం ఎవరు ప్రయోగించారు?

**5.** రాక్షసులను చంపుతుంటే సంతోషించిన వారెవరు?

**ఆ)** కింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి. **5 × 1 = 5**

అందరికి ఆధారమైన చెట్లు నేడు కనుమరుగై పోతున్నాయి, ఊళ్లన్నీ భవనాలతో నింపుతున్నారు. చెట్లు పెంచాలన్న ధ్యాస లేకుండా పోతుంది. జనానికి, తాము పెంచకపోగా ఏళ్ల తరబడిగా విస్తరించిన వట వృక్షాలను కూడా నేల కూలుస్తున్నారు. దీనంతటికీ మనిషి అత్యాశే ప్రధాన కారణం. స్వార్థంతో ముందు చూపు లేకుండా ప్రకృతినంతా అంతరింపజేస్తూ అభివృద్ధి పేరుతో ఆకాశహర్మ్యాలు నిర్మిస్తున్నాడు. అదేవిధంగా రోడ్లను ఆనుకుని ఉన్న వ్యవసాయ భూములను ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నాడు. కొన్నాళ్లకు వ్యవసాయ భూమి కొరవడి మనిషి 'అన్నమో రామచంద్రా' అని అరిచి చావక తప్పని పరిస్థితి చేజేతులా సృష్టించుకుంటున్నాడు.

ప్రశ్నలు:

**6.** .....................

**7.** .....................

www.eenadupratibha.net

8. ....................

9. ....................

10. ....................

ఇ) **కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 5 = 5**

11. తెలగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము ................ దివిన్

ఈ) **కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకోండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినురవేమ!

12. అల్పుడు ఎలా పలుకుతాడు?

13. సజ్జనుడు ఎలా పలుకుతాడు?

14. కనకం అంటే అర్థం ఏమిటి?

15. కంచు మ్రోగినట్లు ఏది మ్రోగదు?

16. ఈ పద్యానికి మకుటం ఏది?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** **10 మార్కులు**

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

17. పసందైన తెలుగు భాష గురించి వ్యాసం రాయండి.

18. పల్లెజీవనం పై వచన కవిత రాయండి.

19. శతక పద్యాల్లోని నీతులను తెలుపుతూ మిత్రుడికి లేఖ రాయండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | **పార్టు – B** | గరిష్ఠ మార్కులు: 10

## III. భాషాంశాలు (వ్యాకరణం) (10 మార్కులు)

**అ) కిందివాటికి సరైన సమాధానాలను గుర్తించండి.** **5 × 1 = 5**

**20.** 'శక్తి యుక్తులు' ఏ సమాస పదం? ( )

అ) ద్వంద్వ సమాసం  ఆ) ద్విగు సమాసం

ఇ) రూపక సమాసం  ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

**21.** 'ఇవ్వీటి' విడదీయండి. ( )

అ) ఇ + వీటి  ఆ) ఈ + వీటి  ఇ) ఈ + వ్వీటి  ఈ) ఇ + వ్వీటి

**22.** 'శ్రావణాభుము' ఏ సంధి? ( )

అ) సవర్ణదీర్ఘ సంధి  ఆ) గుణ సంధి  ఇ) యణాదేశ సంధి  ఈ) వృద్ధి సంధి

**23.** ద్విగు సమాసానికి ఉదాహరణ- ( )

అ) భూతప్రేతాలు  ఆ) బ్రతుకుత్రోవ  ఇ) దశదిక్కులు  ఈ) తల్లిఒడి

**24.** శార్దూలంలో వచ్చే గణాలు గుర్తించండి. ( )

అ) న జ భ జ జ జ ర  ఆ) భ ర న భ భ ర వ

ఇ) స భ ర న మ య వ  ఈ) మ స జ స త త గ

**ఆ) కిందివాటికి అడిగిన విధంగా రాయండి.** **5 × 1 = 5**

**25.** దాశరథి పాటలు రాశాడు **(కర్మణి వాక్యం రాయండి)**

**26.** 'నాతోరా' అని సాయి అమ్మతో అన్నాడు **(పరోక్ష కథనంలోకి మార్చండి)**

**27.** గురువులు జ్ఞాన జ్యోతులను ప్రకాశింపజేస్తారు **(అలంకారాన్ని గుర్తించండి.)**

**28.** ఛేకానుప్రాస అలంకార లక్షణం రాయండి.

**29.** తెలగాణా భవదీయ పుత్రకులలో తీండ్రించు వైప్లవ్య సం **(ఈ పద్య పాదం ఏ పద్యానికి చెందిందో రాయండి)**

## పార్టు – B

### జవాబులు

20–అ; 21–ఆ; 22–అ; 23–ఇ; 24–ఈ;

**25 –** పాటలు దాశరథి చేత రాయబడ్డాయి

**26 –** తనతో రమ్మని సాయి అమ్మతో అన్నాడు

**27 –** రూపక అలంకారం

**28 –** ఒక వాక్యంలో ఒక పదం అర్థభేదంతో వెనువెంటనే ప్రయోగించడాన్ని **ఛేకానుప్రాస అలంకారం** అంటారు

**ఉదా:** అరటి తొక్క తొక్కరాదు

**29.**

| I I U | U I I | U I U | I I I | U U U | I UU | I U |
|---|---|---|---|---|---|---|
| తె ల గా | ణా భ వ | దీ య పు | త్ర కు ల | లో తీం డ్రిం | చు వై ప్ల | వ్య సం |
| స | భ | ర | న | మ | య | వ |

పై పద్య పాదం మత్తేభం

**రచయిత: జి. అంజాగౌడ్**



www.eenadupratibha.net